بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V, 29 Aug 2025 (Telugu)

# హునైన్ యుద్ధ నేపథ్యంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన జర్మనీ జల్సా సలానాలో పాల్గొనేవారికి సలహాలు మరియు ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ప్రార్థనలు

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.08.2025 తేదీన – హదీఖతుల్ మహ్దీ, (వార్షిక బహిరంగల సభల ప్రాంగణం) ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశం**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ. أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, ఫాతిహా అధ్యాయం పఠించిన అనంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. నేను ఈ రోజు హునైన్ యుద్ధానికి సంబంధించి మరికొన్ని వివరాలను తెలియజేస్తాను.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి బయలుదేరేటప్పుడు హజ్రత్ అత్తాబ్ బిన్ ఉసైద్ రజియల్లాహు అన్హు ను మక్కాకు గవర్నర్‌గా నియమించారు. మక్కాకు నియమించబడిన మొదటి గవర్నర్ ఈయనే. ఆ సమయంలో హజ్రత్ అత్తాబ్ (రజి) వయస్సు సుమారు ఇరవై సంవత్సరాలు. మక్కా వాసులకు ఇస్లాం బోధించడానికి హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి)కు బాధ్యత అప్పగించారు. హజ్రత్ అత్తాబ్ (రజి), ఆయన తండ్రి ఖురైష్ తెగలో ప్రముఖ వ్యక్తులుగా ఉండేవారు, ఇస్లాంకు తీవ్ర వ్యతిరేకులుగా ఉండేవారు. ఇస్లాం పట్ల ఆయనకు ఎంత ద్వేషం ఉండేదంటే, మక్కా విజయ దినం నాడు హజ్రత్ బిలాల్ (రజి) అజాన్ ఇచ్చినప్పుడు, అత్తాబ్ తన సహచరులతో, “నా తండ్రి ఈ అజాన్ వినకముందే చనిపోయినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతలు” అని అన్నారు. అయినా, మక్కా విజయ దినం నాడు హజ్రత్ అత్తాబ్ (రజి) ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనను మక్కాకు గవర్నర్‌గా నియమించి, “ఓ అత్తాబ్! నేను నిన్ను అల్లాహ్ ప్రజలపై (అల్లాహ్ ఇంటివారై) గవర్నర్‌గా నియమించాను, వారితో మృదువుగా వ్యవహరించు” అని ఆదేశించారు. హజ్రత్ అత్తాబ్ (రజి) హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణం వరకు మక్కాకు గవర్నర్‌గా ఉన్నారు. ఒక కథనం ప్రకారం, ఆయన హజ్రత్ అబూబకర్ (రజి) కాలంలో కూడా మక్కా గవర్నర్‌గా కొనసాగారు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హునైన్ యుద్ధం కోసం షవ్వాల్ 6న, శనివారం నాడు బయలుదేరారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం షవ్వాల్ 10న హునైన్‌కు చేరుకున్నారు. ఈ ప్రయాణంలో, వారి సతీమణులైన హజ్రత్ ఉమ్మె సల్మా రజియల్లాహు అన్హా మరియు హజ్రత్ జైనబ్ రజియల్లాహు అన్హా వారితో ఉన్నారు. హునైన్ యుద్ధంలో, సైనికుల సంఖ్య, ఆయుధాల పరంగా ముస్లింల సంఖ్య శత్రువుల సైన్యం కంటే తక్కువగా ఉన్నప్పటికీ, ఇది అంతకు ముందు జరిగిన అన్ని యుద్ధాల కన్నా ఎక్కువ సంఖ్య. అఇమ్మ మఘాజీ వ్రాసిన దాని ప్రకారం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పన్నెండు వేల మంది సైన్యంతో బయలుదేరారు. వారిలో పది వేల మంది మక్కా విజయ యాత్ర కోసం మదీనా నుండి వచ్చినవారు,

మిగిలిన రెండు వేల మంది మక్కా నివాసులు ఈ యుద్ధంలో వారితో పాటు బయలుదేరారు.

హజ్రత్ సహల్ (రజి) ఇలా వివరించారు: "నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హునైన్ యాత్రలో నడుస్తున్నాను. మేము చాలా దూరం ప్రయాణించాము, సాయంత్రం అయ్యింది, నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి నమాజ్ చేశాను. ఇంతలో, ఒక గుర్రపు సవారి వచ్చి, 'ఓ అల్లాహ్ ప్రవక్త! నేను మీకు ముందు వెళ్ళాను, నేను హవాజిన్ తెగ ప్రజలు తమ స్త్రీలు, జంతువులతో కలిసి ఉన్నట్లు చూశానని చెప్పాడు. ఇది విని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వి, 'రేపు, ఇన్షా అల్లాహ్, ఇదంతా ముస్లింలకు యుద్ధ ధనంగా మారుతుంది' అని అన్నారు. తర్వాత ఆయన, 'ఈ రాత్రి మాకు ఎవరు కాపలా కాస్తారు?' అని అడిగారు. హజ్రత్ అనస్ బిన్ అబీ మర్సల్ (రజి), 'నేను కాపలా కాస్తాను' అని చెప్పారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనతో, 'ఆ లోయలోకి వెళ్ళు, మనం నీ వల్ల మోసపోకుండా చూసుకో' అని చెప్పారు. అంటే, జాగ్రత్తగా కాపలా కాయాలని అర్థం. ఉదయం అయినప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన నమాజ్ కోసం బయలుదేరారు. నమాజ్ తర్వాత, ఆయన 'మీ గుర్రపు సవారి వచ్చారు, మీకు శుభాకాంక్షలు' అని చెప్పారు. తర్వాత హజ్రత్ అనస్ బిన్ అబీ మర్సల్ (రజి)తో, 'నీకు తప్పక స్వర్గం లభిస్తుంది' అని అన్నారు."

మాలిక్ బిన్ ఔఫ్ ముస్లింల సైన్యం గురించి తెలుసుకోవడానికి ముగ్గురు గూఢచారులను పంపాడు. అయితే, ఆ ముగ్గురూ తిరిగి వచ్చినప్పుడు, వారు చాలా భయపడి ఉన్నారు. వారు ఇలా చెప్పారు: "మేము గుర్రాలపై తెల్లని మనుషులను చూశాము. ఒకవేళ యుద్ధం జరిగితే, మేము వారిని ఎదుర్కోలేము. మేము భూమిపై ఉన్న వారిని ఎదుర్కోలేనప్పుడు, ఆకాశం నుండి వచ్చిన వారితో ఎలా పోరాడగలం? ఒకవేళ మీరు మా మాట వింటే, వెనక్కి వెళ్ళిపోవడం మంచిది." అయితే, మాలిక్ బిన్ ఔఫ్ వారిని తిట్టి, మరో ధైర్యవంతుడైన వ్యక్తిని పంపాడు. ఆ వ్యక్తి కూడా త్వరగా తిరిగి వచ్చి, భయపడినట్లు కనిపించాడు. అతను కూడా, "మనం వెనక్కి తిరిగి వెళ్ళిపోవడం మంచిది" అని చెప్పాడు. కానీ, మాలిక్ బిన్ ఔఫ్ ఆ మాట వినలేదు.

హజ్రత్ సల్మా బిన్ అక్వ (రజి) ఇలా చెప్పారు: "మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హవాజిన్‌పై దాడి చేయడానికి వెళ్ళినప్పుడు, ఒక వ్యక్తి వచ్చి కూర్చుని ప్రజలతో మాట్లాడటం మొదలు పెట్టాడు. ఆ తర్వాత అతను వేగంగా తన ఒంటెపై కూర్చుని పారిపోసాగాడు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని చూసి, 'ఇతను గూఢచారి, అతన్ని పట్టుకుని చంపండి' అని అన్నారు. వెంటనే అతన్ని పట్టుకుని చంపేశారు."

హునైన్ లోయ అనేక చిన్న లోయలను కలిగి ఉంది. దీనిని అవకాశంగా తీసుకుని, మాలిక్ బిన్ ఔఫ్ తన సైనికులను ఈ లోయలలో కాపుగా ఉంచాడు. దీని ఉద్దేశ్యం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులపై అకస్మాత్తుగా దాడి చేయడం. అవిశ్వాసుల సైనిక వ్యూహం ఇలా ఉండెను. ముందు వరుసలో గుర్రపు సవారులు ఉన్నారు. వారి వెనుక పాదచారులు ఉన్నారు. ఆ తర్వాత ఒంటెలపై స్త్రీలు, పిల్లలు ఉన్నారు. చివరలో పశువులు, ఇతర సంపద ఉండెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బనూ సలీం తెగకు చెందిన ఒక వెయ్యి మంది గుర్రపు సవారుల సైన్యాన్ని ముందు వరుసలో ఉంచిరి. దీనికి నాయకత్వం వహించే బాధ్యత హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)కు అప్పగించిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యం మధ్యలో ఉండిరి. ఆయన

ముహాజిరీన్, అన్సార్లకు పెద్ద జెండాలను పంపిణీ చేశారు. ముహాజిరీన్ జెండాలను హజ్రత్ అలీ (రజి), హజ్రత్ సా'ద్ బిన్ అబీ వక్కాస్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి)లకు అప్పగించిరి. బనూ ఖజ్రజ్ తెగ జెండాను హజ్రత్ హుబాబ్ బిన్ మున్జిర్ (రజి)కు, ఔస్ తెగ జెండాను ఉసైద్ బిన్ హుజైర్ (రజి)కు అప్పగించారు.

హునైన్ యుద్ధంలో ముస్లింలకు మొదట విజయం లభించింది, కానీ శత్రువుల అకస్మాత్తు దాడితో ముస్లింలలో కలకలం చెలరేగి, వారికి తాత్కాలిక ఓటమి ఎదురైంది. అయితే, దాని తర్వాత ముస్లింలు అద్భుతమైన విజయం సాధించారు. సహీహ్ బుఖారీ కథనం ప్రకారం, హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) ఇలా చెప్పారు. మేము బనూ హవాజిన్‌పై దాడి చేసినప్పుడు, వారు ఓడిపోయి వెనక్కి పారిపోయారు. మేము యుద్ధ ధనం సేకరించడంలో నిమగ్నమయ్యాం. ఇది చూసి, వారు మాపై బాణాల వర్షం కురిపించారు. దీనివల్ల రక్షణ లేని యువకులు వెనుదిరిగి పారిపోయిరి. కానీ, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విషయానికి వస్తే, ఆయన ఆ సమయంలో కూడా యుద్ధభూమిలో నిలబడి ఉన్నారు. ఆయన తెల్లని కంచర గాడిదపై స్వారీ చేస్తున్నారు.

హుజూర్ అన్వర్ ఇలా అన్నారు: "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని యుద్ధాలలో అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆయన చూపించినంత ధైర్యం, శౌర్యం యొక్క ఉదాహరణ మరొకటి లేదు. పెద్ద పెద్ద వీరులు కూడా తమ స్థానం నుండి పారిపోయే సమయంలో, ఆయన ఒక శిలలా దృఢంగా నిలబడ్డారు."

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) హునైన్ యుద్ధం రోజున బాణం దెబ్బలు తిని వెనక్కి మళ్లిన సంఘటనను ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: హునైన్ యుద్ధంలో ముస్లిం సైన్యం వెనక్కి మళ్లినప్పుడు, శత్రువుల బాణాల దాడి తీవ్రమైనందున, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం కొంతమంది అనుచరులతో శత్రువుల వైపు ముందుకు సాగారు. హజ్రత్ అబూబక్ర్ (రజి) శత్రువుల దాడి తీవ్రంగా ఉండటాన్ని చూసి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆపడానికి ముందుకు వచ్చి ఆయన గుర్రం పగ్గాలు పట్టుకున్నారు. కానీ, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "నా గుర్రం పగ్గాలు వదిలేయుము" అని చెప్పారు. ఆ తర్వాత, వారు స.అ.స. ఈ కవితను పఠిస్తూ ముందుకు సాగారు.

అనన్నబియ్యు లా కజిబ్        అనబ్ను అబ్దుల్ ముత్తలిబ్

అనగా నేను అల్లాహ్ ప్రవక్తను, అబద్ధం చెప్పేవాడిని కాదు, నేను అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడిని.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నేను అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడిని అని చెప్పడంలో ఉద్దేశ్యం ఏమిటంటే. ఈ సమయంలో శత్రువుల దాడి చాలా తీవ్రంగా ఉంది, దాదాపు నాలుగు వేల మంది విల్లుకారులు బాణాల వర్షం కురిపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, నేను ముందుకు వెళ్లడం మానవ స్థాయికి మించి చాలా ఉన్నతంగా కనిపిస్తుంది. దీనివల్ల ఎవరూ మోసపోకూడదు, నాలో ఏదో దైవిక శక్తి ఉందని అనుకోకూడదు. నేను కేవలం అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడిని, ఒక మానవుడిని. నా ప్రవక్త హోదా కారణంగా అల్లాహ్ సహాయం మాత్రమే నాతో ఉంది.

ముస్లిం సైన్యంలో గందరగోళం ఏర్పడినప్పుడు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కేవలం కొద్దిమంది మాత్రమే మిగిలి ఉన్నారు. వారి సంఖ్య నాలుగు నుండి మూడు వందల వరకు ఉంటుందని కొన్ని కథనాల్లో పేర్కొనబడింది. హదీసులలో ఉన్న వివరణల ప్రకారం, హునైన్ యుద్ధ సమయంలో అందరూ

పారిపోలేదు. ముఖ్యంగా మక్కాలోని నూతనంగా ఇస్లాం స్వీకరించినవారు మరియు ఈ యుద్ధంలో పాల్గొన్నప్పటికీ ఇంకా పూర్తిగా ముస్లింలు కాని ఇతర మక్కా ప్రజలలోని కపటులు పారిపోవడం మొదలుపెట్టారు. ఈ అకస్మాత్తు ఓటమికి ప్రధాన కారణం శత్రువులు ఒకేసారి బాణాల వర్షం కురిపించడం. ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు ఉన్నాయి, వాటి గురించి ఇన్షా అల్లాహ్ తర్వాత వివరిస్తాను.

చివరగా హుజూరె అన్వర్ జర్మనీ జల్సా సలానా గురించి కొన్ని ఉపదేశాలు చేశారు. అల్లాహ్ వారిని జల్సా లక్ష్యాలను నెరవేర్చడానికి అనుగ్రహించుగాక! వారు తమ జ్ఞానం, ఆచరణ, ఆధ్యాత్మిక పురోగతిలో నిరంతరం వృద్ధి చెందడానికి నిశ్చయించు కొందురుగాక! దాని కోసం కృషి చేయుదురుగాక. ముఖ్యంగా, అల్లాహ్‌ను స్మరించడంలో, ప్రార్థనలలో సమయం గడుపుదురుగాక!

వారు తమ కోసం మరియు తమ భవిష్యత్ తరాల కోసం ప్రార్థనలు చేయుదురుగాక, అదే సమయంలో, జమాఅత్ పురోగతి కోసం, ప్రతి శత్రువు దుష్టత్వం నుండి అల్లాహ్ రక్షణ కోసం, వారి దుష్టత్వం అంతం కావడానికి కూడా ప్రార్థనలు చేయుదురుగాక. అల్లాహ్ వారిని ప్రతి శత్రువు దుష్టత్వం నుండి రక్షించుగాక.

పాకిస్తాన్‌లో తరచుగా ఏదో ఒక బాధాకరమైన సంఘటన జరుగుతోంది. అల్లాహ్ తఆలా ఆ వ్యతిరేకులను త్వరగా పట్టుకునేలా చేయుగాక. సాధారణంగా, ప్రపంచ శాంతి కోసం కూడా ప్రార్థనలు చేయవలెను. ఈ ప్రపంచ ప్రజలు తమ చెడు పనుల వల్ల తమ వినాశనానికి దగ్గరవుతున్నారు. ఆ అపాయకరమైన వినాశనం నుండి అల్లాహ్ తఆలా మనలను కాపాడుగాక. మధ్యప్రాచ్యం కోసం కూడా ప్రార్థనలు చేయండి, ఎందుకంటే జియోనిస్ట్ ప్రభుత్వం అణచివేత, క్రూరత్వంలో అన్ని హద్దులు దాటింది. వారి అస్తిత్వానికే ముప్పు ఏర్పడిందని అనిపిస్తోంది. అమాయక పిల్లలు, స్త్రీలు, వృద్ధులు, రోగులపై అణచివేత హద్దులు దాటింది. ప్రతి చోటా ఒక పెద్ద హత్యాకాండ జరుగుతోంది. ఇప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు కూడా ఇది తప్పు అని, దీనిని ఆపాలని స్వరం పెంచుతున్నారు, కానీ ఆ క్రూరమైన ప్రభుత్వం ఇప్పటికీ వారి మాటలు వినడానికి సిద్ధంగా లేదు. సంపద, అధికార గర్వం వారిని, అమెరికా, దాని మిత్రులను అహంకారం, క్రూరత్వంలో పరాకాష్ఠకు చేర్చింది. ముస్లిం ప్రభుత్వాలు కూడా ఏమీ చేయలేక పోతున్నాయి. ఒకవేళ ఏమీ చేయలేకపోతే, కనీసం తమ పరిస్థితులను మార్చుకుని అల్లాహ్ తఆలా ముందు తలవంచాలి, తద్వారా అల్లాహ్ తఆలా వారి సహాయానికి వస్తాడు. వారికి ఈ వివేకం కూడా కలగాలని కోరుకుంటున్నాను. ఇదేవిధంగా, ఒక ముస్లిం మరొక ముస్లింపై అణచివేతకు పాల్పడుతున్నాడు. అల్లాహ్ తఆలా వారిని కూడా ఈ అణచివేత నుండి రక్షించుగాక.

ఈ రోజు, అహ్మదీయులుగా మనందరి కర్తవ్యం ఏమిటంటే, ఈ అణచివేతలకు వ్యతిరేకంగా మనకు సాధ్యమైనంత వరకు గళం వినిపించడం, ముఖ్యంగా, హృదయపూర్వక ప్రార్థనలు చేయడం. అల్లాహ్ తఆలా మనకు దానిని నెరవేర్చే శక్తిని ప్రసాదించుగాక.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔